


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

శుక్రవారం 2-1-2026 పేజీలు : 10


మంథని లో టీటీడీ ఆలయ నిర్మాణ ప్రతిపాదనల కోసం స్థలాన్ని

## పరిశీలించిన కలెక్టర్

**మంథని, జనవరి 01 (ప్రజాజ్యోతి):.**

మంథనిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లో టీటీడి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివారు లోని గూడెం గుట్ట ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు.

## జమ్మికుంట మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

- ఈటల చేసిన అభివృద్ధి నే ఉంది
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసింది ఏమీ లేదు
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు

ఎర్రబెల్లి సంపత్ రావు



# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

**ట్రాఫిక్ రూల్స్ ను వాహనదారులు పాటించాలి- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**




**కరీంనగర్ బ్యూరో, జనవరి 1 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా గురువారం రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి ఎక్సైజ్ పోలీసులు నేషనల్ హైవే తోపాటు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహ రించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యము జాగ్రత్తగా అతివేగము డ్రంకన్ డ్రైవ్ మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.


మిగతా 4లో...




## పకడ్బందీగా రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ


9 లో..


అదనపు కలెక్టర్ డి.వేణు-జనవరి 1 నుంచి జనవరి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ

రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

# పిట్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ

**ఎల్లారెడ్డిపేట జనవరి ఒకటి (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో నూతన సంవత్సర సందర్భంగా పిట్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నుకున్న అధ్యక్షులుగా పిట్ల శంకర్,ఉపాధ్యక్షుడిగా పిట్ల శ్రీశైలం,కార్యదర్శిగా పిట్ల సుదర్శన్,క్యాషియర్ పిట్ల బాబు,కార్యవర్గ సభ్యులు పిట్ల శంకర్ పర్శరాములు వెంకట్ స్వామి సత్తయ్య రమేష్ మహేష్ ను ఎన్నుకున్నారు అనంతరం వారికి శాలువాతో సన్మానించారు.



# విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే

**తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**తిమ్మాపూర్ జనవరి 1 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లోనే విలువలతో కూడిన విద్య నేర్పించబడుతుందని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను గురువారం నల్లగొండ జడ్పి పాఠశాల విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సైకిల్ పంపిణి కార్యక్రమానికి అతిథిగా హాజరైన జగదీశ్వరాచారి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టపడి చదువుకొని 10 లో అత్యధికంగా మార్కులు తెచ్చుకున్నవారికి ఎదో ఒక సహాయం అందిస్తామని నల్లగొండ, మక్తపల్లి సర్పంచ్ లు ప్రకటించారు.మోదీ గిఫ్ట్ పేరిట ఉచితంగా సైకిల్ లను సంజయ్ కు 10/10 జీపిఏ సంపాదించి రిటర్న్ గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ సర్పంచ్ జింక



మారుతి,మక్తపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, బాలయ్యపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ లను శాలువాలతో సన్మానం చేసారు.జిల్లా ఈసి చింతం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మార్క హరి, ఓబీసి అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజు,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వార్డు సభ్యులు నారాయణపురం తిరుపతి, జాడి రాజు, స్థానిక బీజేపీ కార్యకర్తలు గాండ్ల రాము, ప్రదీప్ రెడ్డి, సాయి క్రిష,జక్కుల ప్రశాంత్,సుగుణాకర్, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

**కోనరావుపేట: జనవరి.1(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల రద్దీ విపరీతంగా కనిపించింది. నూతన సంవత్సరంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కలగాలని భక్తులు దేవుని సన్నిధిలో ప్రార్థనలు చేశారు.ఆలయ కమిటీలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, తాగునీరు, వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం



నూతన సంవత్సరాన్ని దేవుని దర్శనంతో ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు.

# 2026సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వవిప్



**వేములవాడ జనవరి, 1: ప్రజాజ్యోతి.**
వేములవాడ భగవంత రావు నగర్ 26వార్డ్ లో గురువారం రోజున ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.భగవవంతరావు నగర్ ప్రజలు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుచు, ఈ క్రొత్త సంవత్సరంలోప్రజలుఅందరుఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజలు అభివృద్ధి కొరకు పనిచేస్తుంది అని చెప్పారు. ప్రభుత్వపథకంలను వినియెగించుకోవాలని కోరారు. ఎల్లపుడు మీకు అందుబాటులో ఉంటున్నాని, మీకు ఏ అవసరం ఉన్న నన్ను కలువాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనికరపు. రాకేష్ కాంగ్రెస్ కౌన్సిలర్ ఆశవాహఅభ్యర్థి సిర్రం. ప్రసాద్, కాంగ్రెస్నాయకులుపొంచేట్టి. శంకర్,మామిండ్ల. పర్శరాములు,దర్ర .మోహన్,రామారావు,గంగయ్య, బాలకిషన్,వార్డ్ మహిళాలు చింతపంటి గంగవ్వ, సాగర్ల ఎల్లవ్వ, నామాల లస్మవ్వ,మామిండ్ల. బాలవ్వ, మామిండ్ల జల, ఊరడి రాజేశ్వరి, సుజాత,మమత,ఈశ్వరమ్మా తదితరులు పాలుగోన్నారు.

# ప్రాథమిక పాఠశాల కు సౌకర్యాలను కల్పిస్తాం

**మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య.**



**ఎల్లారెడ్డిపేట జనవరి 1 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల కు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని గురువారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు 11వ వార్డు సభ్యుడు ఎస్కే సమద్ వారి కుమారుడు స్మారకార్థం మంచినీటి ప్లాంటును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అసంపూర?ంగా ఉన్న రెండు తరగతి గదులకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో పనిచేసేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం గౌస్ బాధ్యత తీసుకోవడం జరిగింది అన్నారు 26 జనవరి కి ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి స్వీట్లు నిమ్మ బాలచందర్ రెడ్డి విద్యార్థులకు ప్రైజులను సమకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు పాఠశాలలో గ్రీనరీ కనపడే విధంగా మొక్కలను ఒకటో వార్డు సభ్యుడు సిరిపురం ప్రమీల మహేందర్ అందించడం జరుగుతుందన్నారు రెండు రోజులలో పాఠశాలకు నీటి వసతిని సమకూరుస్తానని అదనంగా టాయిలెట్లు గదులను కూడా మంజూరు చేపిస్తానని సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు హామీ ఇచ్చానన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజ్ పాలకవర్గానికి సన్మానం చేశారు వార్డు సభ్యులు దొమ్మాటి వెంకటలక్ష్మి అంబటి పద్మ జెల్ల రవి. అనరాశి నర్సింలు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేడు "గ్రామీణ ఉపాధి హామీ" సామాజిక తనిఖీ



**జమ్మికుంట, జనవరి1 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము సామాజిక తనిఖీ ఉంటుందని ఎంపీడీఓ పద్మావతి తెలిపారు. ఉదయం 10గంటలకు 20గ్రామాలకు సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమము నిర్వహించనునట్లు తెలిపారు. 2024 -25 లో ఉపాధి హామీ పథకం కి వచ్చిన నిధులు వివరాలు, కూలీలకు చెల్లించిన వేతనాల రేట్లు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. తగిన రికార్డు లతో హాజరు కావాలన్నారు.

# ఈరోజు సుద్దాల పాఠశాలలో సైకిళ్ల పంపిణీ

**కొనరావుపేట: జనవరి.01(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ పాఠశాలలో హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బర్త్డే కానుకగా పదవ తరగతి పిల్లలకు శుక్రవారం రోజున సైకిళ్ళు పంపిణీ చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధర్మారం సర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ తెలిపారు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డా: చెన్నమనేని వికాస్ రావు హాజరవుతారని అన్నారు.



## కొండాపూర్ ఎస్సీ మాల సంఘం నూతన కార్యవర్గం

**ముస్తాబాద్, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి )::** కొండాపూర్ గ్రామ ఎస్సీ మాల సంఘం నూతన కార్యవర్గంగా



అధ్యక్షునిగా క్యారం రాజు,ఉపాధ్యక్షులుగా గంగాధర్ రాజం , క్యాషియర్గా మాదాసు రాజయ్య , సభ్యులుగా గంత రాజు , టప్ప రాజు , కుంటుపోసు దేవానందం ఎన్నికై/నియమితులవడం హర్షణీయం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఈ కార్యవర్గ సభ్యులు సంఘ అభివ ృద్ధి, సమాజ శ్రేయస్సు మరియు ఐక్యత కోసం అంకితభావంతో పనిచేస్తారని ఆశిస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని కోరుకుంటూ అందరికీ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## పర్యావరణ పరిరక్షించడం అభినందనీయం

**సింగరేణి అర్జీవన్ జిఎం**



**గోదావరిఖని , జనవరి 1(ప్రజా జ్యోతి):** పర్యావరణాన్ని పరిరక్షించడం అభినందనీయమని సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ అన్నారు.జీడికే 1అండ్ 3ఇంక్లైన్ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడినందుకు గాను జనరల్ అసిస్టెంట్ జె.స్వప్నను జిఎం అభినందించారు.గురువారం 1అండ్3 ఇంక్లైన్ లో జరిగిన కార్యక్రమానికి జీ ఎం హాజరై స్వప్నకు జఎం ప్రశంస పత్రాన్ని అందజేసారు.గని పరిసరాలలో అందంగా వివిధ మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం మార్పు చేయడంలో మొక్కల నిర్వహణలోస్వప్నచూపినపట్టుదల,క ృషిని ప్రశంసించారు.భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో తమ విధులు నిర్వహిస్తూ సంస్థ అభివ ృద్ధికి క ృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఆరె సంఘం అధ్యక్షుడిగా కాతుబంద మల్లేశం

**కోనరావుపేట:జనవరి.01(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలంలోని



మామిడిపల్లి గ్రామంలో ఆరె కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాతుబంద చిన్న మల్లేశం, ఉపాధ్యాక్షుడిగా కౌడక శ్రీనివాస్, కోశాధికారిగా మోకిడె శ్రీనివాస్, కార్యదర్శిగా వాంకె నాగయ్య, ప్రధాన కార్యదర్శి కోల బాపురావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి కులస్థులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సిఎంకు రామగుండం ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గోదావరిఖని , జనవరి 1(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాదులో సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## హిమ్మత్‌నగర్‌లో విషాదం - మ్యాక సమ్మయ్య భౌతికకాయానికి వాళులు అర్పించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**వీణవంక, జనవరి 1, ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మ్యాక సమ్మయ్య భౌతికకాయానికి బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,మ్యాక సమ్మయ్య పార్టీకి, రైతాంగానికి



చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమ యాత్రలో పాల్గొని, చివరి వరకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

**-ఈటల చేసిన అభివృద్ధి నే ఉంది-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసింది ఏమీ లేదు**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**జమ్మికుంట, జనవరి01 ( ప్రజాజ్యోతి ):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఈటల రాజేందర్ అన్ని రకాల అభివ ృద్ధి చేశారని, నేటికీ ఆయన చేసిన అభివ ృద్ధే కనపడుతుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసింది ఏం లేదని అన్నారు.. కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏం చేశారో చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఈటల రాజేందర్ చేసిన అభివ ృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని వారు స్పష్టం చేశారు.



కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివ ృద్ధి పరుస్తామని పట్టణ ప్రజలకు బిజెపి నాయకులు హామీ ఇచ్చారు. విజ్ఞులైన జమ్మికుంట పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివ ృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్, పోడేటి అనిల్, ఇటుకల సరూప, గర్రెపల్లి నిరుపా రాణి, మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్దన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకురి రాజేష్, ఊదుగుల మహేందర్,శనిగరపు రవి,గుర్రం పరుశురాం, గట్టు రాకేష్, కడెం సతీష్, అహ్మద్ పాషా, కవంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని లో టీటీడీ ఆలయ నిర్మాణ ప్రతిపాదనల కోసం స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, జనవరి 01 (ప్రజాజ్యోతి):.** మంథనిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లో టీటీడి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివారు లోని గూడెం గుట్ట ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంచి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పణ కోసం అనువైన స్థలాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

### ట్రాఫిక్ రూల్స్ ను వాహనదారులు పాటించాలి- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ బ్యూరో, జనవరి 1 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు క ృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రోడ్డు మాసోత్సవం సందరరేగా గురువారం రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి ఎక్సైజ్ పోలీసులు నేషనల్ హైవే తోపాటు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యము జాగ్రత్తగా అతివేగము డ్రంకన్ డ్రైవ్ మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్త ృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ సందరరేగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ పోస్టర్లు కరపత్రాలను అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందరరేగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటిసి పురుషోత్తం డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి,ఆర్టీసీ ఎక్సైజ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచే వేణు



**జమ్మికుంట, జనవరి01 ( ప్రజాజ్యోతి ):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచే వేణు తెలిపారు. హుజురాబాద్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇంటి నుంచి బయలుదేరే ప్రతి వాహనదారుడి కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. **హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి గా ఉపయోగించాలి :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణించరాదని, కార్లు నడిపేవారు సీటుబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. అతివేగమే ఎక్కువ ప్రమాదాలకు ప్రధాన కారణమని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రయాణికులను తరలించే ఆటోలు, జీపులు, ప్రైవేటు వాహనాలు నిరీ?త పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదన్నారు. ప్రమాదాల నివారణకు నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# మచ్చుపేట ఉప సర్పంచ్‌కు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం

### మండలంలోని వైశ్య యువకులు రాజకీయాలలో పాల్గొని పదవులు సంపాదించాలి



**ముత్తారం జనవరి ,01 (ప్రజాజ్యోతి):** మండలంలోని మచ్చుపేట గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన దొంతుల రాకేష్‌ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా మండల ఆర్యవశు ్యలు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు, యువత రాజకీయాలలో ముందుకు సాగుతూ పదవులు సాధించాలని అన్నారు మచ్చుపేట గ్రామ ఉపసర్పంచిగా పదవి సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని వైశ్య యువకులు చెరుకుగా రాజకీయాల్లో పాల్గొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందరరేగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్, ఐతు చంద్రశేఖర్, ఎల్లంకి సత్యనారాయణ, మల్యాల వెంకట రాజం, కజ్జం రమణయ్య, చెక్కిలం రమణయ్య, అనంతుల నాగభూషణం, కట్కూరి రవీందర్, ఎల్లంకి సత్యనారాయణ, ఎల్లంకి సుమన్, ఎల్లంకి రాజు, కట్కూరి వీరేశం పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 1( ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరం సందరరేగా గురువారం నగరంలోని మంకమ్మ తోటలోగల 37వ డివిజన్ మీకోసం, నగర బిఆర్ఎస్ కార్యాలయం లో నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని , సంబరాలను జరుపుకున్నారు. ఈ సందరరేగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ 2026వ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని అందరూ.. ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాక్షించారు. డివిజన్ ప్రజలకు మరియు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల హరిశంకర్ తో పాటు.. డివిజన్ వాసులు,చల్ల హరిశంకర్ మిత్రబ ృందం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన మహిళాసెల్ డైరెక్టర్ గా డా.నమ్రత నియామకం



**కరీంనగర్ టౌన్, జనవరి 1( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయ మహిళా సెల్ డైరెక్టర్గా రసాయన శాస్త్ర సహా ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ వి.నమ్రతకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఉత్తర్వులు అందజేశారు. డాక్టర్ నమ్రత 2008లో సహాయ ఆచార్యులుగా రసాయన శాస్త్ర విభాగం సైన్స్ కళాశాలలో నియామకం పొంది ఆ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు ఈ సందరరేగా నెంబర్ తో మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మహిళా అధ్యాపకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.

# శాతవాహన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ కే పద్మావతి

**కరీంనగర్ టౌన్, జనవరి 1( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ కే పద్మావతి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తర్వులు రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు వి సి డా. డి హరికాంత్ సమక్షంలో అందుకున్నారు. సమాజ శాస్ర సహా ఆచార్యులుగా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్నారు. 2008 లొ సహాయ ఆచార్యులుగా నియామకమై తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు కూడా అందుకున్నారు. ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ గా కూడ కొనసాగుతున్నారు.



## పోలీస్ కమిషనరేట్ లో నూతనసంవత్సర వేడుకలు

**కరీంనగర్ బ్యూరో,జనవరి 1 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ.. 2026 సంవత్సరం పోలీస్ కుటుంబాలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షించారు.శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది అంకితభావంతో పనిచేసిన అధికారులు మరియు సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువవుతూ, మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీం రావు లతో పాటు ఏసీపీలు, సిఐలు, ఆర్ఎస్ఐలు మరియు కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది అందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, జనవరి 1( ప్రజాజ్యోతి):**నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని సెక్రటరేట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ కు సంబంధించిపలుఅంశాలను ఈ సందర్భంగా సుడా చైర్మన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

### సర్పంచ్ మందాల శ్రావణి హరీష్

**ధర్మారం జనవరి 1(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల అభివృద్ధి,విద్యార్థుల సంఖ్య పెంచుట,సదుపాయాలు కల్పించటంతో పాటు పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని పత్తిపాక గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ అన్నారు .గురువారం రోజున స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి,గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల కోరిక మేరకు స్టేజి నిర్మాణం కోసం,రక్షిత మంచి నీటి కల్పన కోసం,ఆట స్థలం ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.రాబోయే కాలంలో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తగిన చేయూత అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం కొత్తగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లను, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందల శ్రావణి హరీష్,ఉపసర్పంచ్ పూసాల మల్లేశం,గ్రామ పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్, ఉన్నత ప్రాథమిక ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సరిత,నూతి మల్లన్న,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఏలేటి పద్మ లచ్చిరెడ్డి, వార్డు మెంబర్లు ఏదుల్ల అంజయ్య,కాంపెల్లి కొమురయ్య,గాజుల మునీందర్, జిల్లాల కాంతా రాజు,ఎల్మ దాసరి అంజమ్మ, కర్నే నరేష్,రేషవేణి మహేష్ ,ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గూడెం గ్రామంలో అన్నపూర అమ్మ ఫౌండేషన్‌కు అంకురార్పణ

**ముస్తాబాద్, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు కుర సావిత్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్నపూర? అమ్మ ఫౌండేషన్ కార్యక్రమం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని నిరాశ్రయులైన వృద్ధులు, వికలాంగులకు ప్రతిరోజూ రెండు పూటల భోజనం అందించాలనే సదుద్దేశంతో ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు అధ్యక్షురాలు కుర సావిత్రి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని తన సన్నిహితులైన 11 మంది మహిళలు కలిసి ఒక కమిటీగా ఏర్పడి, గ్రామంలో ఉన్న నిరుపేద వృద్ధులు మరియు వికలాంగులకు నిత్యం భోజనం అందించడమే అమ్మ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామంలో లేదా మండలంలో ఎవరైనా తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, పండగలు వంటి ప్రత్యేక సందరాేలలో అన్నదానం చేయాలనుకునే వారు అమ్మ ఫౌండేషన్‌కు వస్తు రూపంలో గానీ, ధన రూపంలో గానీ సహకారం అందించి, తమ దాతృత్వాన్ని చాటుకోవాలని ఆమె కోరారు. ఈ విధంగా సహకరిస్తే ఫౌండేషన్ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి బియ్యం, కూరగాయలు, వంట సామాగ్రి అందించి సహకరించిన ప్రతి ఒక్కరికి కుర సావిత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నపూర? అమ్మ ఫౌండేషన్ కమిటీ సభ్యులుమద్దినేని స్వరూప, అంబాటి సుజాత, పిల్లలమర్రి విజయ, బోప్ప విజయలక్ష్మి, బోప్ప పద్మాలత, బోప్ప లక్ష్మి, బోప్ప కవిత, బోప్ప స్వాతి, బోప్ప స్వప్న, సడిమెల శోభారాణి, కొమ్ము పద్మ పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ,2026నూతనసంవత్సరంక్యాలెండరుఆవిష్కరణ

**వేములవాడ జనవరి: 1: ప్రజాజ్యోతి:**

గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ పట్టణం లోనిబీమేశ్వర గార్డెన్ లో నూతన సంవత్సరం క్యాలెండర్ 2026నుఆవిష్కరణచేశారు.భగవంత రావునగర్ లోని 26వార్డ్ బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మి రాజం క్యాలెండర్ ను 26వార్డ్‌లోఇంటిఇంటికిపంచారు. రామక్రిష? మాట్లాడుచు అందరుసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతోవర్ధిల్లాలిఅనికోరు కున్నఇట్టికార్యక్రమంలోరాష్ట్రనాయకుడుకుమ్మరి.శంకర్,పట్టణఅ ధ్యక్షులురాపెల్లి,శ్రీధర్,జిల్లానాయకుడురేగుల.మల్లికార్జున్,కటకం.శ్రీనివాస్,సంటి.అంజిబాబు,సంటి.మహేష్,జిల్లా బీజేపీ సీనియర్ నాయకుడు అన్నం. నర్సయ్య తదితరులు పాలుగోన్నారు.



# ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడి గా నాగపూరి వంశీ

**జమ్మికుంట, జనవరి1 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడి గా సిరిసేడు కి చెందిన నాగపూరి వంశీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 18మంది గ్రామాల ఉప సర్పంచ్ లు వంశీ కి మద్దతుగా నిలిచారు.. గౌరవ అధ్యక్షుడు గా అరెల్లి రమేష్, ఉపాధ్యక్షులు గా కోడూరి చంద్రయ్య, పిట్టల రాజు, పెరుమాండ్ల రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా చిట్ల వినిత,కోశాధికారి గా కనుకుల తిరుపతి రెడ్డి, కార్యదర్శులు గా పద్మ,రాజు లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు చల్లూరి కుమార్, వట్టెపల్లి శరత చంద్ర, గడ్డి మహేష్, సోమిడి సురేందర్, ఇగ్గీ లక్ష్మయ్య, కన్నూరి ప్రవీణ్, పెరుమాండ్ల మ్యొందయ్య, కాసం ఇంద్రరెడ్డి, మ్యాదద తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# చొప్పదండి పురపాలక ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ జాబితా సిద్ధం

**చొప్పదండి, జనవరి 1 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చొప్పదండి పురపాలక సంఘం పరిధిలోని 14 వార్డుల ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ జాబితాలు రూపొందించినట్లు కమిషనర్ నాగరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. ఓటర్ జాబితాలను పురపాలక, తహసిల్దార్, కరీంనగర్ ఆర్డీఓ కార్యాలయాల్లో నోటీసు బోర్డులలో ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు తమ పేరు, ఫోటో, చిరునామా తదితర వివరాలను పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే పురపాలక సంఘ కార్యాలయంలో తెలియజేయాలని పేర్కొన్నారు. పొరపాట్లు లేని ఓటర్ జాబితా రూపొందేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.



# మరెన్నో పథకాలు సాధించి. మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 1 (ప్రజా జ్యోతి):** కార్వా శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన ఎలగందుల సాయి ప్రణవి ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన. రిం పై అండ్ బెంచ్ రెస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ ఓపెన్ నేషనల్ మల్టీ టార్గెట్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ బెంచ్ రెస్ట్ దటింగ్ లో పాల్గొని జాతీయస్థాయిలో కాంస్య పథకం సాధించింది. సాయి ప్రణవి తో పాటు వారి తల్లి తండ్రులు. శేఖర్ మాధురి లను వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గురువారం రోజున శాలువరతో ఘనంగా సత్కరించారు సాయి ప్రణీత వేద వ్యాస పాఠశాల పూర్వపు విద్యార్థి కావడంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమాసాగర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపాల్ కోటయ్యలు ప్రత్యేకంగా సన్మా నించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వే నసదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావిడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు. సర్పంచులు బంగారు రమేష్ ఆరెల్లి రమేష్ జిన్న రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ పోచాల సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ వివిధ గ్రామాల సర్పంచులు. ఎంపీటీసీలు .కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌లో భీమా కోరేగాం విజయోత్సవ సభ

**500 మంది మహార్ యోధులకు ఘన నివాళులు**

**వేములవాడ జనవరి 01 :ప్రజ జ్యోతి:**భీమా సేనా బహ్రెయిన్ టీమ్ ఆధ్వర్యంలో గురువారం రోజున బహ్రెయిన్‌లో భీమా కోరేగాం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈసందరరేగా భీమా కోరేగాం యుద్ధంలో వీర మరణం పొందిన 500 మంది మహార్యోధులకుఘననివాళులు అర్పించారు.



కార్యక్రమంలోవక్తలుమాట్లాడుతూచరిత్రతెలియనివారుచరిత్రనుస ృష్టించలేరు అని బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మాటలను స్మరించారు. మరుగున పడిపోయిన భీమా కోరేగాం యుద్ధ చరిత్రను, 500 మంది మహార్ సైనికులు 28,000 మందిపీష్వాసైన్యంతోభీకరయుద్ధం చేసి విజయం సాధించిన వీరగాథనుసమాజానికివివరించారు. ఈ విజయం దళిత సమాజ ఆత్మగౌరవం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.

ఈ సభలో భీమా సేనా బహ్రెయిన్ టీమ్ అధ్యక్షులుజైభీమ్చంద్రశేఖర్, సభ అధ్యక్షులు జై భీమ్ జాని, జై భీమ్ అనిల్, జై భీమ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాసులు, అలాగే మల్లయ్య, విక్రమ్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతకు చరిత్రపై అవగాహన పెంచడంతో పాటు, సమానత్వం, న్యాయం, మానవగౌరవవిలువలనుగుర్తుచేయడమేలక్ష్యంగానిర్వహించామనినిర్వాహకులు తెలిపారు.

# పూలే,సావిత్రిబాయి చిత్రపటాలకు నివాళులు

**జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి**



**ధర్మారం జనవరి1(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో గురువారం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి పలువురు మండల దళిత బహుజననాయకులుహాజరయ్యారు. అనంతరంపూలే,సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా బొల్లి స్వామి మాట్లాడుతూ.. పూణే,బాంబే లోని 141 బాల బాలికల కొరకు పేద ప్రజల కొరకు దళిత బహుజనుల కొరకు విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు మహిళలు విద్యను అభ్యాసించి అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారంటే ఆ ఘనత సావిత్రిబాయి పూలేదని కొనియాడారు. దేశంలో ఎవరూ చేయని విధంగా మొదటిసారి పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఈ దంపతులు ఇద్దరికీ చెందుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కొత్తూరు గ్రామము నుండి వార్డు సభ్యులుగా గెలుపొందిన కాంపల్లి పోచయ్య,నేరువట్ల రవిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మీ పై నమ్మకంతో ఓటేసి గెలిపించిన ప్రజలకు సేవ చెస్తు వార్డు అభి వృద్ధికి కృషి చేయాలని కోరారు. దళిత బహుజనులూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,విజ్ఞానం వైపు జ్ఞాన సంపార్జన కొరకు పాటు పడి జాతి అభి వృద్ధి కొరకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ తోడేటి రాజలింగయ్య గౌడ్, సుంచు మల్లేశం,మాజీ నీటి సంఘం చైర్మన్ చొప్పదండి మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నేరువట్ల రాజయ్య, నూనె వెంకట నరసయ్య ముదిరాజ్,మామిడిపల్లి సంతోష్, స్వామి, మామిడిపెల్లి వినయ్,నేరువాట్ల మధు, వి హెచ్ పి ఎస్ మండల నాయకులు భూక్యా తిరుపతి నాయక్,లంబడి హక్కుల పోరాట సమితినాయకులు అజ్మీర రాజ్య నాయక్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

**అసోసియేషన్ అధ్యక్షులు జి.కంటేశ్వర్**



**ధర్మారం,జనవరి 1(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ వెలేఫేర్ అసోసియేషన్ ధర్మారం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా మండలంలో స్థానిక ఫోటోగ్రాఫర్లతో కలిసి అధ్యక్షులు గొల్లశెట్టి కంటేశ్వర్ కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.ముకుందరావు, కోశాధికారి బి.భూపతి, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు

**బీమేశ్వర ఆలయం లో ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్, ఎస్ పి మహేష్ బి గీతే తో కలిసిపూజలు**





**వేములవాడ జనవరి, 1: ప్రజాజ్యోతి.** భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు. సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట తపాలా కార్యాలయం లో నూతన సంవత్సరం వేడుకలు

**జమ్మికుంట, జనవరి1 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట తపాలా కార్యాలయంలో పోస్ట్ మాస్టర్ ఉకంటి మహేందర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఉద్యోగులు, స్థానిక ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు.. కేక్ కట్ చేసి ఉద్యోగుల కు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా పోస్టు మాస్టర్ ఉకంటి మహేందర్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో ఖాతాదారులకు, ఉద్యోగులకు అనుకున్న అనుకున్న లక్ష్యాన్ని సాధించి అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో తపాల కార్యాలయ ఉద్యోగులు ఖాతాదారులు పాల్గొన్నారు.



# సర్పంచ్ మహేష్ వార్డు సభ్యులకు శాలువాలతో సన్మానం



**ధర్మారం జనవరి 1(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం కమ్మరిఖాన్ పేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇరుగురాల మహేష్,వార్డు సభ్యులు పులిపాక శ్రీనివాస్,కదాసి నవీన్ కుమార్,కదాసి ప్రసాద్ లకు మాదిగ కుల సంఘాల పెద్దలు,నాయకులు,యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు మంచి పరిపాలన చేయాలని మన జాతికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందరరేగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానన్నారు.మన జాతి బాగు కోసం క ృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కదాసి మల్లేశం,కుల పెద్ద మనిషి పులిపాక రాకేష్,పెద్ద మనుషులు పులిపాక లింగయ్య,అంజయ్య,కదాసి అంజయ్య యూత్ సభ్యులు కదాసి శ్రీకాంత్,అమరేందర్, మనుమండ్ల రాజు,పులిపాక అరవింద్ పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఓటర్ జాబితా విడుదల

**ఈ నెల 4 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**మున్సిపల్ కమిషనర్ టి. రమేష్**

**సుల్తానాబాద్ జనవరి 1 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ జాబితా ముసాయిదాను గురువారం మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అధికారికంగా ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో పేరు చేర్పు, తొలగింపు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు లిఖితపూర్వకంగా స్వీకరిస్తామని తెలిపారు. అందిన అర్జీలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఓటర్ జాబితాపై ఏవైనా సందేహాలు ఉన్న వారు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించి, లిఖితపూర్వకంగా అర్జీలు సమర్పించాలని ఆయన సూచించారు. నేటి నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు.పట్టణంలో నిర్వహించనున్న రాబోయే ఎన్నికలను ద ృష్టిలో ఉంచుకుని, ప్రతి అర్హత గల ఓటర్ తన పేరు ఓటర్ జాబితాలో సరిగ్గా నమోదు అయిందో లేదో పరిశీలించుకోవాలని కమిషనర్ కోరారు. పారదర్శకంగా, లోపరహిత ఓటర్ జాబితా రూపొందించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ అధికారులు పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మ, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్‌తో పాటు మున్సిపాలిటీకి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ఆవరణలో నూతన పాలకవర్గం న్యూ ఇయర్ వేడుకలు

**కొనరావుపేట: జనవరి.01(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామపంచాయతీ ఆవరణలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జిన్న అనూష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు,బాలరాజు సమత లక్ష్మీ పద్మ నరేష్ సిఏ మహిత మండల సమాఖ్య సంఘం అధ్యక్షురాలు భవిష్య మహిళ సంఘ సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. గ్రామ అభివ ృద్ధికి పాలకవర్గం కట్టుబడి పనిచేస్తుందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో




పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని గ్రామ అభివ ృద్ధికి నాంది పలికేలా కలిసి ముందుకు సాగాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.

# మంథని నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు

**- నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**- తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**మంథని, జనవరి 01 (ప్రజాజ్యోతి):**
పెద్దపెల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలోని మంథని నియోజకవర్గంలో పలు దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు అయినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ధూప దీప నైవేద్యం డిడిఎన్ఎస్ పథకం మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరగా వెంటనే నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు మంత్రి శ్రీధర్ బాబు క ృతజ్ఞతలు తెలిపి, మంథని నియోజకవర్గంలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నయని వాటి అభివ ృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, ఇంకను చాలా దేవాలయాలు ధూప దీప నైవేద్యం మంజూరు లేక ఉన్నాయని వీటిని కూడా పరిశీలించి మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.మంథని నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్నీ కోరుకుంటున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంజూరైన ఆలయాలు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో మంజూరైన దేవాలయాలుమంథని పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం, మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి శ్రీ భక్త మల్లెపూల హనుమాన్ దేవాలయ, మంథని మండలం లో గుంజపడుగు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం (శ్రీ రామ స్వామి గోపాల స్వామి దేవాలయం, నాగారం శ్రీ కోదండ రామాలయం,



సిరిపురం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, బెస్తపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంచిన్నఓదెల గ్రామం మర్రిపాడు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, ఎక్లాస్ పూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, వెంకటాపూర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, మల్లారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయాలు, రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామం శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర , శ్రీ అభయంజనేయ స్వామి దేవాలయంరత్నాపూర్ శ్రీకోదండ రామాలయం, ముస్త్యాల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, వకీల్ పల్లి (పన్నూర్) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం,కమాన్ పూర్ మండలం గుండారం గ్రామం శ్రీ భక్తాంజనేయస్వామిదేవాలయాలకుంజూరయ్యాయి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలో దామెరకుంట గ్రామం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఒడిపిలవంచ శ్రీ భూనీల సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం, అంకుసాపూర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, జగ్గయ్యపల్లి లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, కొత్తపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం,మహదేవ్ పూర్ మండలం లో ఎల్కేశ్వరం గ్రామం శ్రీ అలకేశ్వర స్వామి దేవాలయం, బొమ్మాపూర్ శ్రీ హనుమాన్ సహిత శివ పంచాయతన్ దేవాలయం, కుదురుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయలు ఉన్నాయి.మంథని నియోజకవర్గం లో ధూప దీప నైవేద్యం పథకం కింద 24 దేవాలయాలకు మంజూరుకు క ృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు పెద్దపెల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన ధూప దీప నైవేద్య పథకం మంజూరైన గ్రామాల ప్రజలు, అర్చకులు, ప్రజా ప్రతినిధులు క ృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నిమ్మపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

**కోనరావుపేట: జనవరి.1(ప్రజా జ్యోతి) :**
కొనరావుపేట మండలం నిమ్మపెల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఉపాధ్యాయులు సర్పంచ్ కమ్మరి స్వప్న ఉప సర్పంచ్ మానుక సత్యం వార్డు సభ్యులను ఘనంగా షాలువాతో సన్మానించారు ఈ సందరరేగా మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి తమ వంతు క ృషి చేస్తామని, ముఖ్యంగా విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తామని నూతన పాలకవర్గం సభ్యులు హామీ ఇచ్చారు.పాఠశాల అభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే పాలకవర్గం సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.



# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు టీవి బహుకరించిన లయన్ గుండేటి మురళి

**మేడిపల్లి జనవరి 1 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల్ వారి ఆధ్వర్యంలో లయన్ గుండేటి మురళి విజయ పాఠశాలలో జరుగుతున్న వినూత్న కార్యక్రమాలను చూసి,పిల్లలకు డిజిటల్ విధానంలో బోధన అందించాలనే లక్ష్యంతో 43 ఇంచ్ వన్ ప్లస్ టీవీ ని అందించారు. జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడం ద్వారా విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుంటారని తెలపారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీమతి యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తెస్తే తప్పకుండ పరిష్కరిస్తామన్నారు. ఉప సర్పంచ్ అనుమల్ల లక్ష్మి శంకర్,దాత గుండేటి మురళి విజయలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి డీసీఎంఎస్ %%.వినోద్ ,లయన్స్ క్లబ్ సభ్యులులతో పాటు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రోజా రాణి, వెంకటేష్ , నరేంద్ర, %జ్రా% చంద్ర శేఖర్,కమలాకర్, శ్రీను, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు..




# జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిజి ఈజేఏసీ

**సిరిసిల్ల టౌన్ జనవరి 01(ప్రజాజ్యోతి)::** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు గురువారం జిల్లా ఈజేఏసీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సమరసేన్ ఆధ్వర్యంలో సంఘాల నాయకులు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గాజుల సుదర్శన్, సహ అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మొహమ్మద్ రియాజ్ పాషా, ట్రస్మా జిల్లా అధ్యక్షులు జయంత్ కుమార్, ఏఎస్ఓస్ జిల్లా అధ్యక్షులు సుమన్, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు జీవన్, వివిధ సంఘాల ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



# ప్రజల కంటి ఆరోగ్యానికి లయన్స్ క్లబ్ విజన్ కేర్ సేవలు

### సవేర ఆప్టికల్స్-లయన్స్-విజన్ సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి),, జనవరి 1:** ప్రజల కంటి ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సవేర ఆప్టికల్స్, లయన్స్ విజన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందుతూ విజయవంతంగా కొనసాగుతోంది.ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రతి గురువారం రోజున ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో క్లబ్ కార్యదర్శి, నేత్ర వైద్య సహాయకులు అబ్దుల్ వాసే కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు.కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం వరంగా మారిందని పేర్కొన్న దత్తాగౌడ్, ముఖ్యంగా కంటిలో పొర (క్యాటరాక్ట్) ఉన్న రోగులకు ఉచిత రవాణా, భోజన వసతులతో పాటు పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సేవల ద్వారా జిల్లాలోని అనేక మంది పేద, మధ్యతరగతి ప్రజలు మెరుగైన దృష్టిని పొందుతూ సాధారణ జీవనానికి తిరిగి చేరుకుంటున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా శస్త్రచికిత్సలకు ముందుకు రావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడటమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని మరింత బలోపేతం చేస్తోందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి 'స్టార్ పెరార్మర్' అవార్డులు

### జనవరి నెలకు ఎస్ ఎన్.సి.యు క్యాసువలిటీ స్టాఫ్ నర్సులకు గుర్తింపు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 1:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి వారి పనితీరు ఆధారంగా ప్రతి నెల 'స్టార్ పెరార్మర్' అవార్డులు అందజేస్తున్నట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు.జనవరి నెలకు గాను ఎస్ ఎన్ స్టాఫ్ నర్స్ ప్రశాంతి, క్యాసువలిటీ విభాగం స్టాఫ్ నర్స్ కళ్యాణిలకు 'స్టార్ పెరార్మర్' అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్ ఎన్ సి యు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు దాదాపు 500 మంది నవజాత శిశువులకు విజయవంతంగా చికిత్స అందించామని తెలిపారు.ఎస్ ఎన్ సి యు పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ ప్రశాంతి మెరుగైన సేవలు అందించడమే కాకుండా, తోటి నర్సులకు అవసరమైన శిక్షణను అందిస్తూ సేవల నాణ్యతను పెంచుతున్నారని పేర్కొన్నారు. ఆమెకు కరీంనగర్ ఎస్ ఎన్ సి యులో పని చేసిన అనుభవం ఉండటం వల్ల సేవలు మరింత సమర్థవంతంగా అందుతున్నాయని తెలిపారు.అదేవిధంగా క్యాసువలిటీ విభాగంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ కళ్యాణి ఎవరూ తోడు లేని రోగులను తన సేవలతో అత్యంత జాగ్రత్తగా చూసుకుంటూ మానవత్వంతో సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, డా. విజయ్ కుమార్ (ఆర్ఎంఓ), జమున నర్సింగ్ సూపరింటెండెంట్‌తో పాటు ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్

### మండల శాఖ అధ్యక్షుడిగా నక్క జితేందర్



**బుగ్గారం జనవరి 1(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనం వద్ద గురువారం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్, మండల శాఖ అధ్యక్షుడిగా నక్క జితేందర్ ఎన్నికయ్యారు.కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా నక్క శంకర్, ఉపాధ్యక్షులుగా నక్క పెద్దిరాజు, నక్క కిషోర్, కోశాధికారిగా దూడ అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా దూడ తిరుపతి, ఎర్రం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా దూడ లోకేష్, ఉప్పారపు అనోక్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ సన్మానించారు. అనంతరం గ్రామ, మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కుల సంక్షేమం, అభివృద్ధి దిశగా ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు, పెద్దలు, మాజీ అధ్యక్షుడు నక్క చంద్రమౌళి, మాజీ ఉపాధ్యక్షుడు దూడ జీవన్, ఏడవ వార్డు సభ్యుడు దూడపోచ రాజయ్య, రెండవ వార్డు సభ్యుడు సహా పలువురు సీనియర్ నాయకులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం

### హనుమంతుని పేట సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్‌కు బీసీ సంక్షేమ సంఘం ఘన సన్మానం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జనవరి 1:** గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర అత్యంత కీలకమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు స్పష్టం చేశారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మేడ గోని శ్రీనివాస్ గౌడ్‌ను నూతన సంవత్సర సందర్భంగా గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కురుమ మధుకర్ పాల్గొని సర్పంచ్‌కు శాలువాతో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలకు సర్పంచే పరిష్కార కర్తగా నిలవాల్సిన బాధ్యత ఉందని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. బహుజన ఉద్యమాల పట్ల ప్రత్యేక అభిమానంతో పనిచేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో బీసీల ఐక్యత కోసం మరింతగా కృషి చేస్తామని తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని సర్పంచ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# పకడ్బందీగా రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ

**అదనపు కలెక్టర్ డి.వేణు-జనవరి 1 నుంచి జనవరి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ**

**రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -01:** పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం సమీక్రృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా జనవరి నెలలో విద్యార్థులు, యువత తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆర్.టి.ఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు



రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన నిర్వహిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు ప్రచారం చేస్తున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి ం01:** ప్రభుత్వం అందిస్తున్న వివాహ ప్రోత్సాహక బహుమతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల, సకలాంగులకు వివాహం చేసికొనినచో ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు, దివ్యాంగులను వివాహం చేసుకొనిన కూడా మంజూరు చేయడానికి ప్రభుత్వము



ఉత్తర్వులు జారీ చేసినారు. కావున దివ్యాంగులు, సకలాంగులు వివాహం చేసికొన్న తేదీతో 19.05.2025, తరువాత దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు ఀఀ.ఀఀ.వజఞఖంఠ్.వశ్రీఖఅస్తుఖఱ.ప్రశీఐ.అఅ% అనే వెబ్సైట్ ద్వారా ధరఖాస్తు చేసికొని సంబంధిత దరఖాస్తు ఫారం ను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయములో అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య విజయ్ దివాస్

**హైదరాబాద్‌లో భారీ కవాతు- భీమా కోరేగావ్ వీరులకు నివాళి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, జనవరి 1:** సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య విజయ్ దివాస్ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని మంత్రి వివేక్ జెండా ఊపి ప్రారంభించారు.అంబేద్కర్ సూర్తి భవనం నుంచి సెక్రటేరియట్ పక్కనుగా ట్యాంక్‌బండ్ వద్ద గల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సమతా సైనికులు భారీ కవాతు నిర్వహించారు.అనంతరం సమతా సైనిక దళ్ జాతీయ కమిటీ నాయకులు భీమా కోరేగావ్ యుద్ధ వీరుల స్థూపానికి పూలు చల్లి ఘన నివాళులర్పించారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్వల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ, 1818 జనవరి 1న జరిగిన భీమా కోరేగావ్ యుద్ధం అణచివేతకు వ్యతిరేకంగా సాగిన చారిత్రక పోరాటమన్నారు. కేవలం 500 మంది మహర్ సైనికులు 28 వేల పేశ్వాయి సైన్యాన్ని ఎదుర్కొని సాధించిన విజయం సామాజిక ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు.మార్వల్ సిద్ధార్థ రామ్మూర్తి భీమా కోరేగావ్ చరిత్రను వివరిస్తూ, ఈ విజయం డా. బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు ప్రేరణగా మారిందన్నారు. సమతా గ్రంథాలయ చైర్మన్ ప్రమీల నగేష్ మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం సాధనే ఈ వేడుకల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సమతా సైనిక్ దళ సైనికులు వందలాది మంది పాల్గొన్నారు. అలాగే నేతకాని మహర్ సంఘం నుంచి ముడిమడుగుల శంకర్, మాసాదే లక్ష్మీనారాయణ, సమతా సైనిక్ దళ్ పెద్దపల్లి జిల్లా సైనికులు ముడిమడుగుల సురేష్, కొటారి శ్రీనివాస్, సానపురి శ్రీనివాస్, గన్న మహేష్, గన్న రాకేష్, ములుగు జిల్లా సమతా సైనికులు దుర్గం ప్రకాష్, చిలుముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 వరకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) జనవరి -01:** పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, 2025 -2026 సంవత్సరానికి ప్రభుత్వం అందించే పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కు దరఖాస్తులు గడువు ఉపయోగిస్తున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోని విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను వెబ్ సైట్ లో ఫ్రెష్, రెన్యువల్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**- ప్రెస్ క్లబ్ లో నూతన సంవత్సర వేడుకలు**

**- అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్**

**- ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్**




**మంథని, జనవరి 01 (ప్రజాజ్యోతి):** పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథనిలో మన ప్రెస్ క్లబ్ కు మంచి పేరు ఉందని క్రమశిక్షణ గల పాత్రికేయులు ఇందుకు పూర్తిగా సహకరిస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారుల్లో, ప్రజా ప్రతినిధుల్లో, ప్రజల్లో మన డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులపై మంచి అభిప్రాయం ఉందని దానిని అలానే కాపాడుకోవాలని వారు కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా పాత్రికేయులకు స్వీట్స్ అందజేశారు. చిన్నారి ఆధ్యతో అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్ లు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మహావాది సతీష్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల నాగేపెల్లి రాజబాబు, తాటి వాసు గౌడ్, మాదరవేన కిషన్, కచ్చర్ల శంకర్, చేరాల రవీందర్, దహగం సదవలి, మాడిశెట్టి సంతోష్, మంథని లక్ష్మణ్, నారాయణ, సుభాన్, ఆకుల వేణు, అసంపెల్లి స్వామి, ఆకుల రాజు, మాదేశి శ్రావణ్ లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన యువకులు

**(ప్రజా జ్యోతి )చిగురుమామిడి జనవరి 01:** చిగురుమామిడి మండలం



రేకొండ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రేకొండ గ్రామ యువకులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఉప సర్పంచ్ మోర ప్రవీణ్, చాడ వేణు గోపాల్ రెడ్డి, నల్లాల శంకర్, బండారి మల్లేష్, బండోజు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు స్వీకరణ సంప్రదించండి

**మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్**

**జమ్మికుంట, జనవరి1 ( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డు లో ఏర్పాటు చేశామని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. జనవరి 4వ తేదీ సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మపురి,బీర్ పూర్ మండల ఫోటో, వీడియోగ్రఫీ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షుడిగా ఎంపటి రాజేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం**

**బీర్ పూర్, జనవరి 1 (ప్రజా జ్యోతి):** ధర్మపురి మరియు బీర్ పూర్ మండలాల ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం బీర్ పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి గుట్ట ఆవరణలో ఈ ఎన్నికల ప్రక్రియ మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. **నూతన కార్యవర్గం వివరాలు:** అధ్యక్షుడు: ఎంపటి రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షులు: మెండు హరీష్ పటేల్, ముడిమడుగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి: బొమ్మిడి రమేష్,కోశాధికారి: ఆడెపు సతీష్,సంయుక్త కార్యదర్శి: దుర్గం శంకర్,ప్రచార కార్యదర్శి: దుర్గం సుధాకర్ నేతఈ ఎన్నికల ప్రక్రియ జిల్లా ఉపాధ్యక్షులు అయ్యోరి సత్యం, మాజీ కోశాధికారి మెరుగు రమేష్, సలహాదారులు రేచవేని శ్రీనివాస్ మరియు ముఖ్య సలహాదారులు వేముల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పూర్వ కార్యవర్గ నిర?యం మరియు యూనియన్ సభ్యులందరి ఏకోన్ముఖ అభిప్రాయం మేరకు ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. **ముఖ్య అతిథుల సందేశం:** ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నాయకులు, జగిత్యాల జిల్లా మరియు పట్టణ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు వారు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. సమాజంలో ఫోటో మరియు వీడియోగ్రాఫర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల జీవితాల్లోని మధుర క్షణాలను చిరస్థాయిగా నిలిపే అద్భుతమైన వృత్తి ఇదని కొనియాడారు. యూనియన్ సభ్యులందరూ ఐక్యతతో ఉంటూ, సమస్యల పరిష్కారానికి మరియు సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రెండు మండలాల ఫోటో-వీడియో గ్రాఫర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**గొప్ప పరిపాలన దక్షుడు ఛత్రపతి శివాజీ-విగ్రహానికి నిప్పంటించిన విషయం ఆందోళన కలిగించింది**

**ఈదులకంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు**

**రాయపర్తి జనవరి 1 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బందన పెళ్లి గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. గురువారంపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని,టి పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం,బంధనపల్లి గ్రామంలోఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహానికి నిప్పు పెట్టిన, గుర్తు,తెలియని వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాయపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో డిమాండ్ చేసినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూఛత్రపతి శివాజీ గొప్ప పరిపాలన దక్షుడు అని అన్నారు, కుల మతాలకు అతీతంగా ఆయన పరిపాలన కొనసాగించారని గుర్తు చేశారు, ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పు పెట్టిన విషయం తమను ఆగ్రహానికి గురి చేసిందని అన్నారు,విగ్రహానికినిప్పంటించిన వ్యక్తులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని అధికారులను కోరుతున్నట్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, నరసన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృపారెడ్డి మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల

**36 వార్డుల ఓటర్ జాబితా ప్రచురణ**

**- అభ్యంతరాల స్వీకరణ ప్రారంభం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 1:** పెద్దపల్లి పురపాలక సంఘం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల ఓటర్ జాబితా (డ్రాఫ్ట్ నోటిఫికేషన్)ను గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా విడుదల చేశారు.మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో అధికారులు, వార్డ్ ఆఫీసర్లతో కలిసి ఈ డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను వార్డుల వారీగా ప్రచురించి, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. ఓటర్ జాబితా ప్రకారం పురుష ఓటర్లు 21,693 మంది, మహిళా ఓటర్లు 22,150 మంది, ఇతరులు 2 మంది ఉండగా, మొత్తం ఓటర్ల సంఖ్య 43,845గా నమోదైంది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో పేర్లు లేని వారు, సవరణలు అవసరమైన వారు నిర?త గడువులోగా మున్సిపల్ కార్యాలయంలో అభ్యంతరాలు లేదా సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రజల అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది ఓటర్ జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, అకౌంటెంట్ నాగవేణి తదితర అధికారులు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం సేవకు సత్కారం

**- ఎండీ. ఆరిఫ్‌కు ప్రతిష్టాత్మక పోలీస్ సేవ పథకం అవార్డు**

**కోరుట్ల,జనవరి 01 ప్రజాజ్యోతి:** యూనిఫాం కేవలం అధికారానికి గుర్తు కాదు అది బాధ్యతకు, త్యాగానికి, ప్రజల రక్షణకు చిహ్నం.అలాంటి యూనిఫాం విలువను తన ప్రతి చర్యలో నిలబెట్టుకుంటూ, నిశ్శబ్దంగా కానీ నిబద్ధతతో ప్రజల కోసం పని చేస్తున్న అధికారి జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎండీ. ఆరిఫ్ పోలీస్ శాఖ గౌరవాన్ని, విశ్వసనీయతను మరింత పెంచిన ఆయన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక పోలీస్ సేవ పథకం అవార్డు లభించడం కోరుట్ల పట్టణానికే కాదు యావత్ జగిత్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఎండీ. ఆరిఫ్ విధుల్లో ఎప్పుడూ ప్రచారం కోరుకోలేదు అభినందనలు ఆశించలేదు కానీ ప్రజల భద్రతే తన ప్రథమ లక్ష్యంగా భావించారు.పగలు,రాత్రి అనే తేడా లేకుండా, కుటుంబానికి దూరంగా ఉండి, సమాజానికి దగ్గరగా నిలిచిన సేవా మనసు ఆయనది.జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తూ కీలకమైన భద్రతా అంశాల్లో తనదైన శైలిలో సేవలందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా సున్నితమైన సందర్భాల్లో ఆయన చూపిన సహనం, అవగాహన, మానవత్వం అనేక కుటుంబాలకు భరోసాగా నిలిచింది.ఈ అవార్డు ఆయన కష్టానికి వచ్చిన గౌరవం మాత్రమే కాదు,నిజాయితీకి వచ్చిన విజయం,సేవకు వచ్చిన గుర్తింపు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ ప్రజలు, ముస్లిం పెద్దలు, మైనారిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ రిపోర్టర్స్ లు, యువత, మేధావులు ఏకస్వరంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మాకు ఇలాంటి అధికారి లభించడం మా అదృష్టం అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# మైలారం గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా దూదిపాల కొమురారెడ్డి

**శాయంపేట, జనవరి 1 ప్రజా జ్యోతి :** మైలారం గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడిగా దూదిపాల కొమురు రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రెడ్డి సంఘ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా రాజిరెడ్డి, కార్యదర్శులు గా చల్లా రాజిరెడ్డి, చిన్న సాంబరెడ్డి లను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు కొమురారెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర రెడ్డి సంఘ నాయకులకు, గ్రామ రెడ్డి కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కుల పెద్దలతో కలిసి పని చేస్తానని, సంఘం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.